




ఎంఎల్‌సి ఓట్ల అభ్యంతరాలను పరిష్కరించాలి

కలెక్టర్ చక్రధర్‌బాబు

ప్రజాశక్తి-నెల్లూరు: జిల్లాలో ఓటర్ల జాబితాకు సంబంధించి అభ్యంతరాలు, క్లెయిమ్ లను ఈనెల 25 లోగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు పేర్కొన్నారు. గురువారం అమరావతి సచివాలయం నుంచి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సిఈఓ) ముఖేష్ కుమార్ మీనా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా అధికారులతో హాజరయ్యారు. నవం బర్ 9 నుంచి డిసెంబర్ 8 వరకు జిల్లాలో చేపట్టిన ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా పురోగతిని కలెక్టర్ సిఇఒకు వివరించారు. ఈ కాన్ఫరెన్స్ లో కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ కూర్మానాథ్, కంద ఎకూరు సబ్ కలెక్టర్ శోభిక, డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, డిప్యూటీ కలెక్టర్ సుధాకర్, డ్వామా పిడి వెంకట్రావు, నెల్లూరు, ఆత్మకూరు ఆర్డీవోలు మలోల, కరుణ కుమారి, జెడ్పి సిఇఒ చిరంజీవి, తహశీల్దార్ నిర్మలానంద బాబా, ఎన్నికల విభాగం అధికారి ఆషర్ పాల్గొన్నారు.

ఆర్‌టిసిని కాపాడుకోవాలి..!

ఎఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ జాతీయ కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఓ పథకం ప్రకారం రవాణా రంగానికి సమాధి కట్టేందుకు చర్యలు చేపట్టిందని ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య విమర్శించారు. గురువారం ఎపిపిటిడి (ఏపిఎస్ ఆర్‌టిసి) స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ 12వ రాష్ట్ర మహాసభలు నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలోని జక్కా వెంకయ్య, పఠాన్ దాదాపీర్ ప్రాంగణంలో ప్రారంభమయ్యాయి. తొలుత జెఎస్ ట్రస్టు భవన్ ఆవరణంలో ఎస్‌డబ్ల్యుఎఫ్ జెండాను ఆ సంఘం రాష్ట్ర మాజీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ జి.దశరథరామయ్య ఆవిష్కరించారు. మహాసభ మొదటి రోజు ప్రారంభోత్సవ కార్యక్రమాలకు అధ్యక్ష వర్గంగా సీతాలక్ష్మీ, పరుశురామ్, హరిప్రసాద్, జిలాని బాషా వ్యవహరించారు. మహాసభలకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎస్‌డబ్ల్యూఎఫ్ మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు కె. అజయ్‌కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ సుందరయ్య, ఆహ్వాన సంఘం కార్యదర్శి కట్టా సుబ్రహ్మణ్యం, విశిష్ట అతిథిగా శ్రీ హర్షా కోచింగ్ సెంటర్ , డిగ్రీ కళాశాల డైరెక్టర్ ఎం హరిబాబు, ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కోశాధికారి జె.దివాకర్, ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎం.అయ్యప్పరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె సీతాలక్ష్మి, డివి.కుమారి, ఆహ్వాన సంఘం విశిష్ట అతిథులుగా ఎంఎల్‌సి వితపు బాలసుబ్రహ్మణ్యం, చేజర్ల వెంకటేశ్వర్ల రెడ్డి, ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.పరుశురాం, ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు, రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.వి.జి రవిశంకర్, ఎం. అరుణకుమారి, బిడిఆర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వి.కృష్ణారావు, ఎన్.రాజశేఖర్, ఎం.హరిప్రసాద్, టిపిఆర్ దోర,ఎంసిహెచ్ అరుణ, వి.రాములు,జివి సుజాతతో పాటు పలు జిల్లాలకు చెందిన ఎస్‌డబ్ల్యూఎఫ్ ప్రతినిధులు మహాసభలకు హాజరయ్యారు. తొలుత స్టాఫ్ అండ్‌వర్కర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు ఎన్. ప్రసాద్ చిత్రపటానికి ఎఐ ఆర్‌టి డబ్ల్యూఎఫ్ జాతీయ కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీహరి చిత్రపటానికి జయరామిరెడ్డి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి సిఐటియు ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్ పూలమాల వేసి నివాళి అర్పించారు. కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు, మాజీ శాసనసభ్యులు జక్కా వెంకయ్య చిత్రపటానికి ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ జిలానీ బాషా పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు దాదాపీర్ చిత్రపటానికి ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ సుందరయ్య పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ జాతీయ కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య మాట్లాడుతూ నగరంలో జరుగుతున్న స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ 12వ రాష్ట్ర మహాసభలు ఓ ప్రత్యేకమైన పరిస్థితుల్లో జరుగుతున్నాయన్నారు. ఆర్‌టిసి కార్పోరేషన్ ప్రభుత్వ రంగ సంస్థగా రూపాంతరం చెందడం దేశ చరిత్రలో ఇదే అన్నారు. ప్రజా ఓట్లతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు రకరకాలైన నిర్ణయాలు తీసుకొని ప్రజల జీవితాలను, వారి వారి కుటుంబాలను వీధులపాలు చేస్తున్నాయన్నారు. ఆర్‌టిసి సంస్థను విధ్వంసం చేసేందుకు ప్రయత్నం చేస్తున్న తరుణంలో తమ కుటుంబాలు గౌరవంగా జీవించాలని, ఈ సంస్థను కాపాడుకొని తీరు తామని చెప్పడానికి ఓ ఆయుధం 2024 సాధారణ ఎన్నికల రూపంలో రాబోతుందన్నారు. ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు, రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ 'మీ సీట్లు ఎంతా..మీ ఓట్లు ఎంతా..'దేశంలో ఎన్ని రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నారంటూ అనేక మంది ప్రశ్నిస్తున్నారన్నారు. ఆ విధంగా ప్రశ్నించే వ్యక్తులు ఒకటి మరచిపోతున్నారన్నారు. ఏవరు ఏమనుకున్న.. దేశంలో రాజకీయాలను.. ప్రజా పోరాటాలను .. ప్రజల జీవన స్థితి గతులను దగ్గరగా చూసినప్పుడు.. అది గమనిస్తే.. వర్తమానమైనా.. భవిష్యత్తు అయినా కమ్యూనిస్టులు బలంగా లేకపోతే అది సమాజానికి తీరని నష్టం చేకూరుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించి ప్రజల పక్షాన నిలబడేది కమ్యూనిస్టులే అన్నారు. ఆహ్వాన కమిటీ అధ్యక్షులు అజయ్‌కుమార్ మాట్లాడుతూ కరోనా కారణంగా ఉద్యోగులు, కార్మికుల పరిస్థితులు మరింత దిగజారి పోయాయన్నారు. ఇటువంటి తరుణంలో మంచి నిర్ణయాలు తీసుకొని కార్మికుల, ఉద్యోగుల హక్కుల సాధన కోసం భవిష్యత్తులో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు నిర్వహించుకోనే దిశగా అడుగులు వేయాలన్నారు. ఆర్‌టిసి ఆర్ఎం శేషయ్య, టిడిపి రాష్ట్ర నాయకులు చేజర్ల వెంకటేశ్వరరెడ్డి మట్లాడారు.


జెండా ఆవిష్కరణ చేస్తున్న ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు


మాట్లాడుతున్న ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం

హామీలు మరిచారు: విటపు

సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు పాదయాత్రల్లో ఇచ్చిన హామీలను మరిచారని విమర్శించారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతిపక్షనేతగా ఉన్న సమయంలో పిఆర్‌సితో పాటు ఆర్‌టిసి కార్మికులు సమస్యలపై అనేక హామీలిచ్చారని, సిఎం ఆయ్యాక వీటన్నింటిని మరిచారని తెలిపారు. పిఆర్‌సి కోసం ఉద్యోగులు మాట్లాడితే అరెస్టులు చేస్తున్నారన్నారు. కనీసం మాట్లాడే స్వేచ్ఛ కూడా లేకుండా ఉందన్నారు. పలు సమస్యల పరిష్కారం కోసం ఆర్‌టిసి కార్మికులు, ప్రభుత్వోద్యోగులు కలిసి ఉద్యమం చేస్తున్నారన్నారు.

దళితుడికి రక్షణ కల్పించాలి

ప్రజాశక్తి-నెల్లూరు : దగదర్తి మండలం ఉప్పలపాడు గ్రామానికి తలారి రవికుమార్ (ఎస్సీ)పై స్థానిక ఎస్ఐ ఎన్.సుమన్ దాడి చేయడం అమానుషమని, ఈ ఘటనపై విచారణ చేపట్టి బాధితుడికి న్యాయం చేయాలని కోరుతూ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జునకు మాజీ ఎంపి పి.ఉదయ వినతిపత్రం అందజేశారు. ఈ ఏడాది క్రోసూరు అమరావతి దగ్గర ఒక ఎకరం 54 సెంట్లు, అలాగే మల్లాల నారాయణరావు దగ్గర 50 సెంట్లు పొలం కౌలుకి తలారి రవికుమార్ తీసుకొని వరినాట్లు వేశారన్నారు. ఆ భూమి వివాదంలో ఉందని, పోలీసు స్టేషనుకు రావాలంటూ బాధితుడు రవికుమార్‌ను పిలిపించుకొని విచారణ పేరుతో ఈ క్రమంలో ఎస్ఐ దాడి చేశారన్నారు. ఎస్ఐ సుమన్ పరిచేసేను ట్రాక్టర్ తో తొక్కించి వేయడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. దీనిపై ఎస్పికి బాధితుడు ఫిర్యాదు చేయగా పోలీసు అధికారులు విచారణ చేసి తలారి రవికుమార్ని సాగనీకుండా కొంచాలని చెప్పారన్నారు. కానీ ఇప్పుడు మళ్లీ ఎస్ఐ సుమన్ బెదిరిస్తున్నాడన్నారు. తక్షణమే బాధితుడికి న్యాయం చేయాలని కోరారు.

యువకుడు దారుణ హత్య



ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరులో దారుణ ఘటన చోటుచేసుకుంది.. పోతురాజు మిట్ట వద్ద జాకీర్(33) అనే యువకుడు హత్యకు గురయ్యాడు. వివరాల మేరకు కడప జిల్లా పోరుమామిళ్ల కు చెందిన ఖాదర్ హుస్సేన్ కందుకూరు పోతురాజు మిట్ట వద్ద ఉంటున్న తన కొడుకు వద్ద ఉంటున్నాడు. బుధవారం రాత్రి పొద్దుపోయిన తర్వాత ఖాదర్ హుస్సేన్, ఆయన కొడుకు, ఇద్దరూ కలిసి కొడుకు అత్తతో గొడవ పడుతున్నారు. ఆ సమయంలో ఇళ్ల పక్కన ఇలా గొడవ ఎంటని ఎదురు ఇంట్లో ఉంటున్న జాకీర్ అడిగాడు. కోపంతో రగిలిపోయిన ఖాదర్ హుస్సేన్, ఇంట్లోకి వెళ్లి కత్తి తెచ్చి జాకీర్‌ను దారుణంగా పొడిచారు. జాకీర్‌కు గుండెలో బలంగా కత్తి దిగడంతో అక్కడికక్కడే మతి చెందినట్టు తెలిసింది. సమాచారం అందుకున్న డిఎస్‌పి కండే శ్రీనివాసులు, పట్టణ ఎస్ఐ కిషోర్ బాబు, సిఐ వెంకట్రావు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. జాకీర్ పట్టణంలోని లారీ స్టాండ్ వద్ద పంచర్ షాపు నిర్వహిస్తున్నట్టు తెలుస్తోంది. జాకీర్‌కు ఇటీవల పెళ్ళి జరిగినట్టు చెబుతున్నారు. జాకీర్ భార్య గర్భవతి అని తెలిపారు. ఖాదర్ హుస్సేన్‌కు తన సొంత ఊర్లో కూడా క్రిమినల్ నేపథ్యం ఉన్నట్లు ప్రాథమిక సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసి జాకీర్ మృత దేహాన్ని శవ పరీక్ష నిమిత్తం కందుకూరు ఏరియా వైద్య శాలకు తరలించారు.

న్యాయం చేయాలని నిరసన

బుధవారం రాత్రి హత్యకు గురైన జాకీర్ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ కందుకూరు పట్టణ పోలీస్ స్టేషన్ ఎదుట గురువారం ముస్లీంలు రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు.

వరిగొండలో 'గడపగడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలంలోని వరిగొండ పంచా యతీలో ఈ నెల 14వ తేదీ ప్రారంభమైన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా మంత్రి గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందు తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు వుంటే తన దష్టికి తీసుకురావాలని మంత్రి సూచించారు.విజయ డైరీ మాజీ చైర్మన్ చిల్లకూరు సుధీర్ రెడ్డి, వైసీపీ కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, గూడూరు విష్ణుమోహన్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్, మధు, తలమంచి సురేంద్ర బాబు, మాజీ జెడ్పిటీసి చిరంజీవి గౌడ్ ఉన్నారు.

క్రీడా దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - ఉలవపాడు : ఉలవపాడు పరిషత్ ఉన్నత పాఠశాల రామా యపట్నంలో క్రీడాకారులకు రూ. 15 వేల విలువైన క్రీడా దుస్తులను సా సర్పంచ్ చాపల రమణయ్య గురువారం అందజేశారు. విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొనేటప్పుడు ఒకే రకమైన క్రీడా దుస్తులతో క్రీడల్లో పాల్గొనాలని ఉద్దేశ్యంతో క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారిలో స్ఫూర్తిని నింపడానికి దుస్తులకు పంపిణీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు శ్యామ్, ఆనందరావు, లక్ష్మీ ప్రసన్న, ఖాజావలి, వెంకట్, రమణ శర్మ, శ్రీనివాస్, మొదలగు వారు పాల్గొన్నారు

విద్యా రంగ సమస్యలు పరిష్కరించండి



ప్రజాశక్తి -నెల్లూరు : అధికార వైసిపి బలపరిచిన తూర్పు రాయలసీమ నియోజ కవర్గ ఉపాధ్యాయ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి విజయవాడలో విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్‌ను గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. విద్యా రంగ సమస్య లపై చర్చించినట్లు చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. సిఎంతో చర్చించి పరిష్కరిస్తామని ప్రవీణ్ ప్రకాష్ హామీఇచ్చినట్లు చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.

17న పెన్షనర్ల దినోత్సవం

ప్రజాశక్తి -నెల్లూరు : ఈనెల 17వ తేదీన పెన్షనర్ల దినోత్సవం నిర్వహించనున్నట్లు పెన్షనర్ల సంఘం జిల్లా ఎస్ఎం గౌస్, జనరల్ సెక్రటరీ ఎస్‌పివిఎన్ మూర్తి తెలిపారు. భక్తవత్సల నగరంలోని పెన్షనర్ సంక్షేమ భవనంలో ఉదయం జరిగే ఈ కార్యక్రమానికి పెన్షనర్ల సంఘం జిల్లా శాఖ గౌరవాధ్యక్షులు, ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం, జిల్లా ట్రెజరీ, అకౌంట్స్ అధికారి డి. గంగాద్రి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్, అడిషనల్ డిఎండాక్టర్ బి. సిద్ధా నాయక్ , నెల్లూరు డివిజన్ సబ్ ట్రెజరీ అధికారి ఎస్‌కె అహ్మద్ జిల్లా ట్రెజరీ అధికారి బి. లోకేష్ బాబు తదితరులు హాజరవుతారన్నారు.

సంకల్ప యాత్ర ప్రారంభం

నెల్లూరు : చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని మహిళా సంకల్ప యాత్ర చేపట్టినట్లు మహిళా బిల్లు సాధన సమితి కన్వీనర్ కే సంజయ్ కుమార్ తెలిపారు. గురువారం పినాకిని గాంధీ ఆశ్రమం నుంచి ప్రారంభించిన ఈ యాత్రను ప్రారంభించారు. ఢిల్లీ వరకు కొనసాగుతుందన్నారు. కో కన్వీనర్ పి సుధాకర్ రెడ్డి, వనం శ్రీరాములు కోఆర్డినేటర్స్ బీ.ఝాన్సీ ,సుస్మిత, ఉసనారా బేగం, ఎం విజయలక్ష్మి ,వనం రమాదేవి, సాయి, దీపక్ ,రోహన్ పాల్గొన్నారు.

అమరజీవికి ఘన నివాళి



నెల్లూరు : ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగనిరతి వెలకట్టలేనిదని, ఆ మహనీయుడు చూపిన సన్మార్గంలో పయనిస్తూ ప్రతి ఒక్కరూ దేశసేవలో భాగస్వామ్యులు కావాలని కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని అమరజీవి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

ప్రజాశక్తి -కందుకూరు : ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని కందుకూరు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బండ్ల మిట్ట సెంటర్ వద్ద ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాసవి సేవాదళ్ అధ్యక్షులు వేణుగోపాలరావు మాట్లాడారు.

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక పార్టీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నేతలు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా పెద్ద బజారుకు చేరుకుని, అక్కడ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు మోదడుగు వెంకటేశ్వర్లు మాట్లాడారు. రామ సాయి బాబా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు కందుకూరు పట్టణ ఆర్యవైశ్య సమాజ సేవకులైన రవ్వా శ్రీనివాసులు, ఇన్నమూరి శ్రీనివాసులు, చీదెళ్ళ క్రష్ణ, చక్కా వెంకట కేశవరావు ల సహకారముతో కందుకూరు పట్టణం మహాదేవపురం రోడ్డులో కాలువ పక్కన వర్షాల కారణంగా ఇళ్ళల్లో కి నీళ్లు వచ్చి పలు ఇబ్బంది పడుతున్న పేదలకు భోజనం ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది.

పట్టణంలోని వైసిపి కార్యాలయములో ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరజీవి చిత్రపటానికి ఆర్యవైశ్య వైఎస్సార్ సీపీ నాయకులు పబ్బిశెట్టి శివ, మురారిశెట్టి శ్రీకాంత్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

రాపూరు : పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో గురువారం శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతినీ ఘనంగా నిర్వహించారు. సబ్ సబ్ రిజిస్ట్రార్ వై.కే నందకిషోర్ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఆయనతోపాటుగా సిబ్బంది పాల్గొన్నారు.

పొగాకు రైతులను ఆదుకోండి..!

ప్రజాశక్తి -కందుకూరు : ఇటీవల తుపాన్ ప్రభావంతో నష్టపోయిన పొగాకు రైతులను ఆదుకోవాలని కందుకూరు నియోజకవర్గానికి చెందిన రైతు నాయకులు పొగాకు బోర్డు ఈడి శ్రీధర్‌బాబును గురువారం ఒంగోలులో కలిసి విన్నవించారు. కందుకూరు ప్రాంతంలో సుమారు 15 వేల ఎకరాల్లో పొగాకు పంట దెబ్బతిన్నది, బోర్డు అధికారులు గ్రామాల్లో పర్యటించి వాస్తవ పరిస్థితులను అంచనా వేసి రైతులకు నష్టపరిహారం అందజేయాలని కోరారు. ప్రస్తుతం అధికారులు పంట నష్టం వివరాలు సేకరిస్తున్నారని, తాను కూడా త్వరలో కందుకూరు ప్రాంతంలో పర్యటించి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని శ్రీధర్‌బాబు హామీ ఇచ్చారు.రైతు నాయకుడు పొన్నగంటి రామయ్య, కందుకూరు నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు నాదెండ్ల వెంకట సుబ్బారావు, కందుకూరు పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం, వడ్లమూడి సురేష్, ఎం శ్రీనివాసులు ఉన్నారు.


పొగాకు బోర్డు ఇడి శ్రీధర్‌బాబుతో మాట్లాడుతున్న రైతులు

కృష్ణ చైతన్య విద్యార్థుల ప్రతిభ

డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో



ప్రజాశక్తి - నెల్లూరు

విక్రమ్ సింహపురి యూనివర్సిటీ విడుదల చేసిన నాలుగో సెమిస్టర్ డిగ్రీ ఫలితాల్లో కష్ణ చైతన్య కళాశాల విద్యార్థులు అన్ని కోర్సులు, గ్రూపుల్లోనూ ప్రతిభ కనబరిచారు. యూనివర్సిటీ స్థాయిలో ఫస్ట్ మార్కులు సాధించి విజయ దుందుభి మోగించారు ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ ఆర్. వి.కష్ణారెడ్డి పి. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తమ విద్యార్థులు యూనివర్శిటీ స్థాయిలో ప్రథమ స్థానంలో ర్యాంకులు సాధించడం గర్వకరాణంగాఉందన్నారు. బిఎస్‌సిలో ఎ రాజేశ్వరి 99.8 శాతం, ఎస్డి అస్మా సుల్తానా 99.2 శాతం, ఎస్ కె బిబి జాన్ 98.6 శాతం, పి సుజిత 99.4 శాతం మార్కులు సాధించారన్నారు. బి.సి.ఎలో ఐ. హరిత 97.5 శాతం, ఎం మనిషా 97 శాతం, కె శ్రీనివాస్ కుమార్ 96.7 శాతం సాధించారన్నారు. బిఎస్‌సిలో లక్ష్మీ ప్రసన్న 97 శాతం, ఎన్. కీర్తి 96.5 శాతం షేక్ సహనాజ్ 95 శాతం సాధించారన్నారు. బి. బి ఎలో ఎం. శ్రీలేఖ 97శాతం, ఎస్ షేక్ అబ్దుల్ అజిత్ 93 శాతం కే.పూజిత 92.5శాతం బి కాం., ఆర్. అరుణ 96 శాతం బి. శ్రావణి 94 శాతం, ఎం. ప్రసన్న93 శాతం మార్కులు సాధించి కళాశాల కీర్తిచాటారన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కళాశాల డైరెక్టర్స్ ఆర్. వి.కష్ణారెడ్డి డి. సుధారాణి అడ్మిన్ డిన్ సి. రామాంజనేయులు రెడ్డి ప్రిన్సిపల్ ఎస్. నాగయ్య వైస్ ప్రిన్సిపల్ అధ్యాపకులు ఉత్తమ ప్రతిభ కనబిరిచన విద్యార్థులను అభినందించారు.

చింతా మోహన్ ప్రచారం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : కేంద్రంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో ఉన్న వైఎస్సార్సీపీ, టిడిపిలు మోసపూరిత మాటలతో దళితులను వంచిస్తున్నాయని మాజీ మాజీ పార్లమెంటు సభ్యులు చింతామోహన్ విమర్శించారు. గురువారం ఆయన మండలంలోని వెంకన్నపాలెం, ఈదూరు దళిత వాడల కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతా మోహన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో దళిత సంక్షేమానికి పాటుపడిందన్నారు. దళితులకు సమాజంలో సమానత్వం గౌరవత్వం కల్పించిన కాంగ్రెస్ పార్టీని తిరిగి ఆదరించాలని చింతా మోహన్ కోరారు.సర్వేపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పూల చంద్రశేఖర్, వెంకటగిరి కాంగ్రెస్ ఇంచార్జ్ శ్రీనివాసుల రెడ్డి పాల్గొన్నారు.

పన్ను వసూళ్లపై సమీక్ష

ప్రజాశక్తి -కందుకూరు : పన్ను వసూళ్లు, సచివాలయం పని తీరు పై వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీస్ తో సమావేశం మున్సిపల్ కమీషనర్ ఎస్ మనోహర్ గురువారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పన్ను వసూళ్లు పెంచాలని, ప్రజలకు అవగహన కల్పించాలని చెప్పడం జరిగింది.. అదేవిధంగా సచివాలయం లో ప్రజల ఫిర్యాదు లపై, వాలంటీర్లు పని తీరు పై, సచివాలయం ఉద్యోగుల పని తీరు పై సమీక్షా చేయడం జరిగింది..

డిప్యూటీ తహశీల్దార్ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి - లింగసముద్రం : ఇంగసముద్రం తహశీల్ధార్ కార్యలయంలో డిప్యూటి తహశీల్ధార్ గా టి.ప్రసాద్ గురువారం విధుల్లో చేరారు. ఉలవపాడు తహశీల్ధార్ కార్యలయంలో ఆర్ఐగా పని చేస్తున్న ప్రసాద్ పదోన్నతిపై రీసర్వే డిప్యూటి తహశీల్ధార్‌గా లింగసముద్రం రావడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటుల్లో ఉండి వారి సమస్యల పరిష్కారానికి పనిచేస్తానని చెప్పారు.

'సోమిరెడ్డి' పరామర్శ

ప్రజాశక్తి -పొదలకూరు : మండలంలోని పలువురు నాయకులను టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గురువారం పరామర్శించారు. శ్రీనివాస లేఔట్లోని కొమ్మి కష్ణ నాయుడు కుమారుడు ఇటీవల ఆకస్మికంగా మరణించడంతో, కష్ణమనాయుడు కుటుంబాన్ని మంత్రి పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వెంకటేశ్వర్ నగర్‌లో అనారోగ్యంతో ఉన్న మన్యం సుధాకర్ నాయుడు ను, తాటిపర్తి గ్రామం లో ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడిన మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పల్లారపు కష్ణ యాదవ్ ను ఆయన పరామర్శించారు. మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు, పట్టణ అధ్యక్షులు మల్లికార్జున్ నాయుడు, టిడిపి నాయకులు కోవూరు వెంకటేశ్వర్లు నాయుడు,దేవినేని. సుబ్బానాయుడు, అక్కెం సుధాకర్ రెడ్డి, వెన్నపూస రాజశేఖర్ రెడ్డి,బోగోలు భాస్కర్ రెడ్డి, ఎస్.కె జమీర్ ,దేవినేని శరత్ సుబ్బరామిరెడ్డి ఉన్నారు.

సర్కిల్ కార్యాలయం ప్రారంభం

రాపూరు : మండలంలో నూతన పోలీస్ సర్కిల్ కార్యాలయాన్ని ఎస్పి విజయారావు, ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమానికి వారుముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి హిమవతి, ఆత్మకూరు డిఎస్పి కోటారెడ్డి, రాపూరు, సైదాపురం, కలువాయి మండలాల ప్రజా ప్రతినిధులతో పాటు స్థానిక సర్కిల్ సంబంధిత పోలీస్ స్టేషన్ల పరిధిలోని సబ్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

'ఇదేమి ఖర్మ రాష్ట్రానికి'...

ప్రజాశక్తి -కందుకూరు : ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం పట్టణంలోని 2వ వార్డు దుర్గమ్మ గుడి, విద్యుత్ సబ్ స్టేషన్ ప్రాంతాల్లో గురువారం నిర్వహించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, వార్డు అధ్యక్షుడు షేక్ నాగూర్ తో పాటు పార్టీ నేతలు ఇంటింటికి తిరుగుతూ సమస్యలు తెలుసుకున్నారు. మల్లేశ్వరరావు మాట్లాడుతూ పట్టణంలో ఏ ప్రాంతానికి వెళ్లినా టిడిపి చేసిన అభివద్ధి కళ్ళ ముందు కనిపిస్తుందన్నారు. ప్రజలకు అన్ని రకాలుగా సౌకర్యంగా ఉండేందుకు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గొప్ప ఆలోచనతో జి ప్లస్ త్రీ ఇళ్లు నిర్మిస్తే, జగన్ రెడ్డి వచ్చి మూడున్నర సంవత్స రాలు దాటినా లబ్ధిదారులకు అప్పగిం చలేకపోయారని ఎద్దేవా చేశారు. వార్డు నాయకులు యర్రా ముసలయ్య, బల్లిపల్లి మాల్యాద్రి, బల్లిపల్లి మల్లికార్జున, ఇత్తడి లక్ష్మయ్య, నరసింగరావు, తిరుమల శెట్టి మధు, షేక్ రసూల్, షేక్ కాలేషా, షేక్ కరీముల్లా, షేక్ సల్మాన్, షేక్ మాబాషా, మోదడుగు నాగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు నాదెండ్ల వెంకటసుబ్బారావు పాల్గొన్నారు.


కందుకూరులో...

ప్రజాశక్తి - లింగసముద్రం : మండలంలోని యర్రారెడ్డిపాలెం గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం మండల టిడిపి అధ్యక్షులు వేముల గోపాల్‌రావు ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం జరిగింది.గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గోపాల్‌రావు మాట్లాడుతూ జగన్‌రెడ్డి పరిపాలనలో ప్రజలు ఎలాంటి కష్టాలు పడుతున్నారో గ్రామల్లో తిరుగుతుంటే తెలుస్తుందన్నారు.వైసిపి పరిపా లనలో దోపిడి పర్వం సాగుతుందని, ఎమ్మెల్యేలు,మంత్రులు ప్రభుత్వం సొమ్మును విచ్చలవిడిగా దోచుకుంటున్నారని విమర్శించారు. అనంతరం గ్రామస్తులతో కలిసి రచ్చబండ కార్యక్రమాని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఉట్లపల్లి మాధవ,టిడిపి నాయకుల రాజారపు మాల కొండయ్య,క్లస్టర్-3 ఇన్‌చార్జీ బొల్లినేని నాగేశ్వరరావు,యూనిట్-9 ఇంచార్జ్ నీలం బ్రహ్మరెడ్డి,టిడిపి నాయకులు పూరిమిట్ల మాల్యాద్రి,అడపా రంగయ్య,మద్దెల రామారావు,గొల్లపల్లి వెంకటేశ్వర్లు,నాగిరెడ్డి, నారాయణ పాల్గొన్నారు.


లింగసముద్రంలో....

హత్య కేసులో నిందితులు అరెస్టు

ప్రజాశక్తి వెంకటాచలం : మండలంలోని కసుమూరు కొండ మీద హత్య కేసును వెంకటాచలం పోలీసులు చేదించారు.ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ డి.ఎస్.పి వీరాంజనేయ రెడ్డి గురువారం వెంకటాచలం పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. మతుడు కూరపాటి వెంకయ్య(74) కసుమూరు కొండపైన దర్గా ఏర్పాటు చేసుకొని పూజలు చేస్తూ భక్తులు ఇచ్చే కానుకలతో జీవనం సాగిస్తూ ఉండేవాడు .ఈ క్రమంలో మోతే నారాయణమ్మ భర్త చనిపోయి ఏ ఆదరణ లేకపోవడంతో బతుకు జీవనాధారం కోసం అక్కడ జీవనం సాగించేది. ఆ దశలో ఎవరూ లేని ఆమెకు చేదోడు వృద్ధుడు చేదోడు, వాదోడుగా ఉండేవాడు. ఆ క్రమంలో వెంకయ్యకు వంట చేసి పెట్టడం కూరలు వంటివి చేసి పెడుతూ ఉండేది. వీరిమధ్య వివాహేతర సంబంధం కొనసాగింది. కొద్దిరోజుల తర్వాత ముద్దాయి కుమార్తె కూడా మృతుడు పడింది. ఈ విషయంపై ఇద్దరి మధ్య కొద్ది రోజులుగా గొడవలు జరుగుతుండేవి. ఈ క్రమంలో నారాయణమ్మ భయపడుతూ ఉండేది. ఆగష్టు 6న 2022 వేకువ జామున ఇంటి పక్కనే నారాయణమ్మ కుమార్తె కాలకృత్యాలు తీర్చుకుంటుండగా అదే అదునుగా భావించిన వెంకయ్య అఘాయిత్యం చేసేందుకు ప్రయత్నించాడు. కుమార్తె అరవగా నారాయణమ్మ వెంకయ్యను కర్రతో కొట్టింది. కుమార్తెను తీసుకుని దూరంగా వెళ్లింది. వెంకయ్య వారిని వెంబడించారు. నారాయణమ్మ కుమార్తెను గ్టిగా పట్టుకోవడంతో ఆమె వెంకయ్యను తోసేసింది. దీంతో అతను బండరాయిపై పడి తలకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే తన వద్దనున్న కారం చల్లి బండరాయితో .కాళ్లు చేతులపై కొట్టింది. అనంతరం భయంతో ఇంటికి వెళ్లారు. అనంతరం ఆ ప్రాంతంలో బహిర్భూమికి వెళ్ళేవారు గాయపడిన వెంకయ్యను చూసి వారి బంధువులకు పోలీసులకు సమాచారం అందిం చారు. బంధువులు అతని ఆస్పత్రికి తరలించారు. అక్కడ మృతిచెందాడు. పోలీసుల విచారణలో అసలు విషయం తెలిసింది. రూరల్ సీఐ గంగాధర్ రావు వెంకటాచలం ఎస్ఐ అయ్యప్ప నిందితులను అరెస్టు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

పిల్లలకు టీకాలు తప్పనిసరి


ప్రజాశక్తి-నెల్లూరు : చంటి బిడ్డలకు తల్లిపాలతోపాటు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు విధిగా వేయించాలని నారాయణ వైద్యశాల మెడికల్ సూపరింటెండ్ డాక్టర్ బి. హరిప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నారాయణ వైద్యశాల చిన్నపిల్లల విభాగాధిపతి డాక్టర్ ఎం. రవీంధ్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో మాత మూర్తులకు "తల్లిపాలు – వ్యాధినిరోధక టీకాలు" అనే అంశం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నారాయణ మెడికల్ కళాశాల డీన్ డావ ఎస్. పి. రావ్ ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ నారాయణ హాస్పిటల్ చిన్నపిల్లల వ్యాధుల విభాగం కాన్పులు ,గర్భకోశ వ్యాధుల విభాగం చిన్నారుల ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధవహించడం, మాతమూర్తులకు అవగాహన కల్పించడం ఎంతో అభినందనీయమన్నారు. సదస్సుకు ముఖ్య అతిధిగా విచ్చేసిన నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి. హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పురిటి బిడ్డ నుంచి ఒక సంవత్సరం పాటు క్రమం తప్పకుండా వ్యాధినిరోధక టీకాలతోపాటు వారి యొక్క ఆరోగ్య పరిరక్షణకు తల్లిదండ్రులు సరైన అవగాహనతో చిన్నారులను రక్షిస్తే తల్లిదండ్రులుగా వారి నూరేళ్ళ జీవితానికి గొప్ప బహుమతన్నారు. నారాయణ హాస్పిటల్ చిన్నపిల్లల విభాగాధిపతి డాక్టర్ ఎం. రవీంధ్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ తల్లిపాలు అమతంతో సమానమని, ముందుగా వచ్చే ముర్రుపాలలో పోషకాలు అధికంగా ఉంటాయన్నారు. పిడియాట్రిక్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ సాంబశివారెడ్డి, అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి. ప్రతిమ , అసిస్టెంట్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మంజుప్రభ , చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ ఉమామహేష్ పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎంపిడిఒ సుబ్రమణ్యం

పంచాయతీల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-కొడవలూరు: పేదల్లేని ఆరోగ్యకర గ్రామాలుగా తీర్చిదిద్దేలా పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని ఎంపిడిఒ పి. సుబ్రమణ్యం సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై గురువారం శిక్షణ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రభుత్వం 9 అంశాలను పరిగణనలోకి తీసుకొని పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు.అభివద్ధి ప్రణాళికలో 9 అంశాలు విధిగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పంచాయతీలకు వచ్చే సాధారణ నిధులు, 15వ ఆర్థిక సంఘ, ఎంపి, ఎంఎల్ఎ నిధులను సద్వినియోగం చేసుకొని నీటి వనరులున్న హరిత గ్రామాలుగా మారుద్దామని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ గాలి జ్యోతి, ఇఒపిఆర్‌డి వి. నాగరాజు, మండల పరిషత్ సూపరింటెండెంట్ సురేష్ కుమార్ రెడ్డి ఎంపిటీసీలు, సర్పంచ్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


బురదలోనే శవాన్ని తీసుకెళుతున్న దృశ్యం

శ్మశానవాటికకు వెళ్లేందుకు ఇక్కట్లు..!

ప్రజాశక్తి-కోవూరు: మండలంలోని పాటూరు గ్రామం తూర్పుపల్లి పాలెం వాడకు చెందిన వారు చనిపోయిన వ్యక్తిని పూడ్చేందుకు శ్మశానానికి వెళ్లేందుకు దారి లేక ఎన్నో సంవత్సరాలుగా ఇక్కట్లు పడుతున్నారు. శవాన్నితీసుకోపోయేదానికి దారి లేక పంట పొలాల్లో బురద కాలువలలో శ్మశాన వాటికకు మోసుకువెళుతున్నారు ఆ గ్రామంలో ఓ వ్యక్తి చనిపోగా అతనిని పూడ్చేందుకు బురద ఉన్న పొలంలో మోసుకెళ్లారు. గతంలో చనిపోయిన శ్మశానానికి తీసుకెళ్లేందుకుఒక దారి ఉండేది. గతంలో పంట పొలాలలో తీసుకువెళ్లే వారి పరిస్థితి ఏర్పడింది. చాలా ఇబ్బందులు ఎదుర్కొంటామని గ్రామస్తులు ఈ విషయంపై అధికారులకు ఎన్ని మార్లు చెప్పిన అర్జీలు ఇచ్చిన ఫలితం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు శ్మశానానికి దారి ఏర్పాటు చేయాలని వారు కోరారు.

నమ్మకాన్ని కల్పించండి

ప్రజాశక్తి-ఉదయగిరి: కష్టమర్లకు మెకానికులపై నమ్మకం కలిగేలా పనులు చేస్తూ నూతన కమిటీ సభ్యులు ఐక్యతతో ముందుకు సాగాలని సిఐ గిరిబాబు పేర్కొన్నారు. గురువారం స్థానికషాదీ మంజిల్ లో విక్రమ్ సింహపురి టూ వీలర్స్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉదయగిరి టూ విల్లర్ నియోజకవర్గ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన సమావేశంకు సిఐ వి.గిరిబాబు, ఎస్ఐ అంకమ్మ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూఉదయగిరి సర్కిల్ పరిధిలోని ఉదయగిరి, సీతారాంపురం, వరికుంటపాడు, దుత్తలూరు మండలాల మెకానికులు నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఈ కమిటీని ఐక్యతతో ముందుకు తీసుకెళ్లాలని, మరి కొందరికి ఆదర్శంగా నిలవాలన్నారు. పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా నాయకులు యూనియన్ ఉద్దేశించి చేపట్టాల్సిన కార్యాచరణను రూపొందించి క్రమశిక్షణతో యూనియన్ ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. మండల నూతన కమిటీలను ఏపీ గ్రామంలో ఎంపిక చేశారు. అనంతరం సిఐ మెకానికులకు గుర్తింపు కార్డులను అందజేశారు. కార్యక్రమంలో నూతన కమిటీ నియోజకవర్గ అధ్యక్షులు, అన్వర్ బాషా, కాంతయ్య, సాహెబ్ షా, రఫీ మండల అధ్యక్షులు మతకాల నాగేంద్ర, సెక్రటరీ ఇషాక్, మజిదాని, కుతుబ్, దావూద్, మస్తాన్ సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు నోటిఫికేషన్

ప్రజాశక్తి-కోవూరు: జీవీకే ఇఎంఆర్ఐ సంస్థ డాక్టర్ వైఎస్ఆర్ సంచార పశు ఆరోగ్య సేవ వాహనం నెల్లూరు జిల్లా పరిధి వెటర్నరీ డాక్టర్, వెటర్నరీ టెక్నీషియన్(పారావెట్) డ్రైవర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. విద్యార్హతలు: డాక్టర్: బ్యాచిలర్ ఆఫ్ వెటర్నరీ సైన్స్, రిటైర్డ్ డాక్టర్లు అర్హులు.డ్రైవర్ : పదో తరగతి ఉత్తీర్ణత, హెవ్ ఎం వి డ్రైవింగ్ లైసెన్స్ , వయసు 35 సంవత్సరాలకు మించ రాదు.వెటర్నరీ టెక్నీషియన్: డిప్లమా ఇన్ వెటర్నరీ సైన్స్,30 సంవత్సరాలకు మించరాదు. ప్రెషర్లు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు ఇందుకు సంబంధించి ఇంటర్వ్యూలు 17-12-2022 శనివారం న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2:00 వరకు నెల్లూరు జిల్లా రైల్వే స్టేషన్ రోడ్ లోని జిల్లా పశు వైద్యశాలలో జరుగుతాయని ఇఎంఇ గణపతి నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజ రయ్యేవారు ఆధార్ కార్డు,2 ఫొటోస్ అన్ని డాక్యుమెంట్స్ తో హాజరు కావలెను. ఏదైనా వివరాల కోసం 9908584874కు సంప్రదించాలని తెలిపారు.

ఉద్యోగుల పెన్షన్ పథకంపై పార్లమెంటులో ఎంపి బీద ప్రశ్న

ప్రజాశక్తి-కావలి: రాజ్యసభసభ్యులు డాక్టర్ బీద మస్తాన్ రావు గురువారం రాజ్యసభలో,2018 లో కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల పెన్షన్ పథకం మూల్యాంకనం సమీక్ష కోసం పార్లమెంటులో ప్రశ్నించారు. అధిక-సాధికార పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేసిన విషయం వాస్తవం కాదా, ఆ కమిటీ చేసిన సిఫార్సులను ప్రభుత్వం అమలు చేసిందా?, దానికి గల కారణాలు తెలియచేయాలని ఇపిఎస్ పనితీరుకు సంబంధించి ప్రభుత్వం ఏవైనా ఇతర సంస్కరణలను చేపట్టిందా?కారణాలు తెలియచేయాలని కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ రామేశ్వర్ తెలిని కోరారు. కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ రాష్ట్ర మంత్రివర్యులు రామేశ్వర్ తెలి సమాధానమిస్తూ ఉద్యోగుల పెన్షన్ స్కీమ్ 1995 పూర్తి మూల్యాంకనం, సమీక్ష కోసంప్రభుత్వం ఏర్పాటు చేసిన హై ఎంపవర్డ్, మానిట రింగ్ కమిటీ సిఫార్సును అమలు చేసింది. పూర్వపు పేరా 12ఏ కిందపెన్షన్,కమ్యుటేషన్,ప్రయో జనాన్ని పొందిన సభ్యులకు సంబంధించి ఈ పథకం, సెప్టెంబరు 25, 2008న లేదా అంతకు ముందు సాధికారత పర్యవేక్షణ కమిటీ సిఫార్సు చేసిన ప్రకార కనీస పెన్షన్‌ను నెలకు రూ. వెయ్యి నుంచి రూ.2వేలకు పెంచడానికి ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపారు.


పార్లమెంటులో మాట్లాడుతున్న ఎంపి బీద

అధికారులతో సమీక్ష

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలోని బ్రాహ్మణపల్లి లో మూడు రోజులు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గుర్తించిన సమస్యల పరిష్కారానికి అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజాప్రతినిధులు కషి చేయాలని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన శాఖల వారీగా ప్రజలు తెలిపిన సమస్యల నివేదికను పరిశీలించి ఆయా శాఖల అధికారులకు సమస్యలు వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు.గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎస్టీ కాలనీ వాసులు గహాలు మంజూరు చేయాలని కోరారు. వెంటనే వారందరి వివరాలు నమోదు చేసుకుని అర్హులైన వారందరికి గహాలు మంజూరు చేయించాలని సూచించారు. సమావేశంలో అన్ని శాఖల అధికారులు, మండల కన్వీనర్ సుబ్బిరెడ్డి, శ్రీనివాసులు నాయుడు, మాజీ సర్పంచ్ కన్నపు రెడ్డి అమర్నాథ్ రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలుచోట్ల శ్రీపొట్టిశ్రీరాములు వర్ధంతి

నెల్లూరు

ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 58 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి అసువులు బాసిన శ్రీ పొట్టి శ్రీరాములుత్యాగానికి కేంద్ర ప్రభుత్వం ఆ మహనీయునికి గౌరవ 'భారతరత్న' బిరుదు ప్రకటించాలని స్వాతంత్ర్య సమరయోధులు అంతర్జాతీయ వైశ్య సమాఖ్య ఉపాధ్యక్షులు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు చెందిన కె.వి చలమయ్య విజ్ఞప్తి చేశారు. ఆయన వర్ధంతిని పురస్కరించుకొనివైశ్య సమాఖ్య ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికిమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఆర్‌వి శరత్, ఎస్ నాగేశ్వరరావు, ఎన్.రవీంద్రనాథ్, ఎ.నరసింహులు, ఆర్ శేషగిరి, ఆర్ రామకష్ణ పాల్గొన్నారు.

ఆత్మకూరు అర్బన్

అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా గురువారం ఆత్మకూరు పట్టణంలోని లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మెంటా శ్రీనివాసులు , సెక్రటరీ ఒమ్మిన శ్రీనివాసులు , ట్రెజరర్ డి. శ్రీనివాసులు పాల్గొన్నారు.అమరజీవి శ్రీ పొట్టిశ్రీరాములు వర్ధంతి సందర్భంగా గురువారం ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో శ్రీ పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి ఎంపీడీఓ సి. శ్రీనివాసులు పూలమాల వేసి నివాళు లర్పించారు . ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు రాష్ట్రాన్ని చేసిన సేవలను కొనియాడారు ఎంపీడీఓ కార్యాలయపు సిబ్బంది మరియు ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.


నెల్లూరులో

బిట్రగుంట

అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా గురువారం విశ్వనాద రావుపేట సర్పంచ్ గండూరి మంజుల ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డారు. సర్పంచ్ పి.అనిత, ముంగమూరు సర్పంచ్ రాయి వినోద్ యాదవ్, జెపి గూడూరు సర్పంచ్ బండ్ల సురేష్ గౌడ్, నాగులవరం సర్పంచ్ రామారావు, పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అల్లూరు

స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గురువారం శ్రీపొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా తహశీల్దార్ చెంచయ్య ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సుధీర్, వీఆర్వోలు శ్రీనివాసులు, రంతుల్లా, సర్వేయర్ అస్రూఫ్ తదితరులు ఉన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిడిఒ శ్రీదేవి, ఎంపీపీ కుమారి, దర్శి గుంట శశిరేఖ, తదితరులు పాల్గొన్నారు.

వరికుంటపాడు

మండలంలోని ఎంపిడిఒ కార్యాలయంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములకు ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విజయభాస్కర్ మాట్లాడారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రామకష్ణరెడ్డి, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ఎంఎస్‌పేటలో

స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల కేజీబీవీలో గురువారం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ లక్ష్మీ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

ఉదయగిరి

అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి గురువారం ఘనంగా ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి శాంతి కుమారి నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు.కార్యక్రమంలో మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి, ఉపసర్పంచ్ షేక్ ముర్తుజా హుస్సేన్, ఎస్థాని, ఎంపీటీసీ గొల్లపల్లి తిరుపతయ్య, వైసిపి నాయకులు కష్ణారెడ్డి పాల్గొన్నారు.

కావలి

అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి మొగిలి కల్లయ్య, గుత్తికొండ కిషోర్ బాబు, జ్యోతి బాబురావు, పోట్లూరి శ్రీనివాసులు, ఏగూరి చంద్రశేఖర్, షేక్ మస్తాన్, బొట్లగుంట శ్రీహరి నాయుడు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం నాలుగో డివిజన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర రావుపై వెంటనే చర్యలు తీసుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో గురువారం పారిశు ధ్య కార్మికులు మస్టర్ పాయింట్ వద్ద రెండవ రోజు నిరసన తెలియజేశారు. ఈసందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ ఇన్స్పెక్టర్ కార్మికులను తరచుగా పనులలో ఇబ్బందులు పెట్టడం, ఇదేమని? ప్రశ్నించిన వారిని మాటలతో భయాం దోళనలకు గురి చేయడం వెంటనే మానుకోవాలని హెచ్చరిం చారు. ప్రశాంతంగా పనులు చేస్తు న్న కార్మికులను ఉద్దేశపూర్వకంగా మరొక యూనియనుకు అనుకూలంగా ఇతర కార్మికులను రకరకాలుగా ఇబ్బందులకు గురి చేయడం వెంటనే మానుకోవాలన్నారు. ఈ సమస్యను మునిసిపల్ కమిషనర్ జోక్యం చేసుకొని వెంటనే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.సిఐటియు పట్టణ కార్యదర్శి యర్రంశెట్టి కష్ణమోహన్ మాట్లాడుతూ శానిటరీ ఇన్స్పెక్టర్ ఒక యూనియన్‌కు అనుకూలంగా,మరొక యూనియన్ కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం సిగ్గుచేటన్నారు.కార్మికులను తరచుగా ఉద్దేశపూర్వకంగా ప్రశాంతంగా పనులు చేస్తున్న వారిని సమస్యలను సష్టిస్తున్నారన్నారు. ప్రశ్నించిన కార్మికులను ఇబ్బందులకు గురిచేయడంతో గతంలో కూడా ఈయన వేధింపులను అదుపుకను కార్మికులను డివిజన్లు మార్చడం, మస్టర్ వేయకుండా ఆపడంలాంటి ఆలోచనలు విరమించు కోవాలని హితవు పలికారు. కార్మికలను ఇబ్బందులకు గురిచేస్తే ఆందోళన తప్పదన్నారు. కార్మికులకు సిఐటియు ఎప్పుడు అండగా ఉంటుందని, ప్రేమ కొండయ్యను తన పనిలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నాలుగు డివిజన్ల మస్టర్ల వద్ద నిరసన తెలియ జేస్తామని హెచ్చరించారు. కార్యక్ర మంలో సిఐటియు నాయకులు పెంచల నరసింహం, ఒంగోలు రమేష్, పా ముల సీనయ్య, ఎస్. ఆనందరావు కార్మికులు పాల్గొన్నారు.


నినాదాలు చేస్తున్న కార్మికులు, నాయకులు

సీతారామపురంలో గడప గడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-సీతారామపురం: ప్రజా క్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.మండలంలోని సింగారెడ్డి పల్లి గ్రామంలోని బీసీ కాలనీ ఎస్సీ కాలనీలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా గడపగడపకు తిరుగుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసు కున్నారు. కార్యక్రమంలో వైసీపీ నియోజకవర్గ ప్రచార కార్యదర్శి ఎస్. శాంతి కుమారి , మండల వైసీపీ కన్వీనర్ సి.హెచ్.సుబ్బారెడ్డి, ఎంపీటీసీ చప్పిడి వెంకటమ్మ, సర్పంచులు దుర్గం సంపూర్ణ, సి.హెచ్.దుర్గాప్రసాద్ యాదవ్,ఎంపిడిఓ ఐజాక్ ప్రవీణ్, నాయకులు పానెం రమణయ్య,గోరంట్ల తిరుపాలు, చప్పిడి తిరుపతయ్య పలువురు నాయకులు అధికారులు పాల్గొన్నారు.



పేదలకు అన్నదానం

ప్రజాశక్తి-కావలి: స్థానిక కో ఆపరేటివ్ కాలనీలో ఫ్రీక్రిస్మస్ సందర్భంగా గురువారం మునిసిపల్ కార్మికులకు సుమారు60మందికి దుస్తులు,. పండ్లు , బిర్యానీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కావలి మున్సిపల్ కమిషనర్, బి.శివారెడ్డి, డాక్టర్ ప్రవీణ్ కుమార్ లు పాల్గొన్నారు. ఈ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గర్రె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు.


దుస్తులుఅందజేస్తున్న కమిషనర్ బి. శివారెడ్డి.

క్షేత్రస్థాయిలో విద్యార్థుల పరిశోధన

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ ఇసిఇ చదువుతున్న ఫైనల్ ఇయర్ విద్యార్థిని ,విద్యా ర్థులు గురువారం షార్‌కు వెళ్లినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ అధ్యాపకులైన డాక్టర్ ఎన్. కష్ణ చైతన్య, డాక్టర్ జి. శ్రీనివాస్, డాక్టర్ ఐ. మాల్యాద్రిరెడ్డి, శ్రీమతి శ్రీలక్ష్మి, శ్రీ బి. మధు తదితరుల అధ్యాపకుల ఆధ్వర్యంలో షార్ విజ్ఞాన కేంద్రాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించార న్నారు.కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె.రాజారెడ్డి, ఈసిఈ హెచ్ఓడి ప్రొఫెసర్ వి. సునీల్ రెడ్డి, పరిపాలన అధికారి ప్రొఫెసర్ ఆర్‌వి రమణారెడ్డి, తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

నూతన పింఛన్ల పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని 11 సచివాలయాల పరిధిలో విడుదలైన నూతన పింఛన్లను ఎంపిడిఒ సి.శ్రీనివాసులు పునః పరిశీలించారు. మండలంలో అర్హులైన వారిలో 130 పింఛన్లను వెరిఫికేషన్ చేశారు. వీరికి త్వరలో ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేయడం జరుగతుందని తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వం వచ్చే జనవరి నుంచి రూ.2500 నుంచి రూ.2750 పెంపుదల చేస్తా మన్నారు.కార్యక్రమంలో మండలంలోని అందరూ సంక్షేమ సహాయకులు పాల్గొన్నారు.

'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి-ఎంఎస్‌పేట: మండలంలోని కుప్పూరు పాడు గ్రామంలో గురువారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు గ్రామ సర్పంచ్ అనిత, సి హెచ్ సురేష్ బాబులు తెలిపారు. తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గూటూరు మురళీకన్నబాబు సూచనలు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు.కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు అబ్బూరి రమేష్ నాయుడు అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధిపై హర్షం

ప్రజాశక్తి-ఉదయగిరి: గడపగడప పర్యటనలో బాధ్యత కుటుంబానికి ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ప్రచార కార్యదర్శి శాంతి కుమారి ఇచ్చిన హామీ మేరకు సిఎం సహాయ నిధి 6 లక్షలు అందజేయడంపై కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో మండలలోని సంజీవ్ రాజు పల్లి గ్రామానికి చెందిన బడబాగ్ని కేశవరావు కుటుంబానికి ఆరు లక్షల రూపాయల సిఎం సహాయనిధి చెక్కును అందజేశారు. గతంలో బద్రీనాథ్ క్షేత్రంలో అన్నం వండి తిరిగి వచ్చే క్రమంలో రైలు ప్రమాదంలో కేశవరావు కాలు కోల్పోగా ఎమ్మెల్యే మేకపాటి గడపగడప కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మాట ప్రకారం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆరు లక్షల రూపాయలు మంజూరు చేయించి చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డికి నియోజకవర్గ ప్రచార కార్యదర్శి శాంతి కుమారి రుణపడి ఉంటామని కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి,గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ షేక్ ముర్తుజా హుస్సేన్, జిల్లా వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ గడియాల్చి. ఎస్థాని, నాయకులు కష్ణ రెడ్డి, సంజీవ రాజు పాల్గొన్నారు.

బాలికల ఓవరాల్ ఛాంపియన్ విఎస్‌యు కళాశాలదే

ప్రజాశక్తి-కావలి: ఇటీవల జరిగిన విక్రమ సింహపురి యూనివర్సిటీ ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్లో కావలి విక్రమ సింహపురి యూనివర్సిటీ కాలేజ్ విద్యార్థులు మహిళా విభాగంలో గేమ్స్ ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించారు. వీరిని గురువారం కళాశాల ప్రిన్సిపల్ ప్రొ "చిలుమూరి శ్రీనివాసరావు అభినందించారు. ఆయన మాట్లాడుతూ విక్రమసింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎం సుందరవల్లి మరియు రిజిస్టర్ రామచంద్ర రెడ్డి క్రీడలకు ఎంతో ప్రాధాన్యమిచ్చితమను ప్రోత్సహించారని తెలిపారు.వీరి సహాయ సహకారాల వల్లే తమ కళాశాల పి.డి. సిహెచ్. మణికంఠ పిల్లలకు తర్ఫీదిచ్చి ఈ విజయం సాధించారన్నారు. కళాశాల విద్యార్థులు బాల్ బ్యాడ్మింటన్, షటిల్ బ్యాడ్మింటన్ సింగిల్స్ అండ్ డబుల్, టెన్నిస్ సింగిల్స్ అండ్ డబుల్, టేబుల్ టెన్నిస్ డబుల్ విభాగంలో విన్నర్ సాధించారు. ఈవెంట్లలో వారు 75 పాయింట్లు సాధించారన్నారు. హ్యాండ్ బాల్, టేబుల్ టెన్నిస్ సింగిల్స్ రన్నర్స్ గా నిలిచారని వివరిం చారు. పురుషుల విభాగంలో బాల్ బ్యాడ్మింటన్ విన్నర్స్ ఫుట్‌బాల్ రన్నర్ ఆఫ్, టేబుల్ టెన్నిస్ సింగిల్స్ అండ్ డబుల్ రన్నర్స్‌గా వచ్చారు. కార్యక్రమంలో కళాశాల పి.డి.మణికంఠ, అధ్యాపకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.


విజేతలనుఅభినందిస్తున్న ప్రిన్సిపల్

దేశానికి విద్యార్థులు ఆదర్శం

ప్రజాశక్తి-ఉదయగిరి: విద్యార్థులు ఉపాధ్యాయులు సహకారాలు అందించాలని శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్‌ను స్థానిక శాసనసభ్యులు ప్రారంభించారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మండలంలోని 10 ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొనడం సంతోషదాయకమన్నారు. వారు తయారుచేసిన 50 రకాల ప్రాజెక్టులు ఎంతగానో ఆ కట్టు కున్నాయని దేశానికి సైంటిస్టులు నేటి విద్యార్థులని అభివర్ణించారు. ప్రతేడాది ఇలాంటి సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటుకు విద్యాధికారులు కషి చేయాలని తాను ప్రోత్సహిస్తానని పేర్కొన్నారు. అనంతరం మొదటి ద్వితీయ తతీయ స్థానంలో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమం లో నెల్లూరు విద్యాశాఖ ఉపాధికారి కె. భిక్షాలు, మండల విద్యాధికారి షేక్ మస్తాన్ వలి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇన్‌ఛార్జ్ గౌస్ బాష, సిఐ గిరిబాబు, ఇఒ నరసయ్య, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులతో ఎంఎల్ఎ

విద్యార్థికి అభినందనలు

ప్రజాశక్తి-కావలి: రాష్ట్ర స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలలో కావలికి చెందిన అనుదీప్ రెడ్డి తతీయ స్థానం గెలుపొందటం అభినందనీయమని బాడీబిల్డర్స్, అసోసియేషన్ నెల్లూరు జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ బెజవాడ రవికుమార్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ మాదవరెడ్డి సెక్రటరీ జగన్ తెలిపారు. గురువారం డాక్టర్ బెజవాడ రవికుమార్ ఆస్పత్రిలో ఈ అభినందన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ ఈ నెల 12,13 తేదీలలో రాజమండ్రి లో నిర్వహించిన బాడీ బిల్డింగ్ రాష్ట్ర స్థాయి పోటీలలో డిగ్రీ విద్యార్థి తతీయ స్థానం గెలుపొందటం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలపై మక్కువ పెంచుకొని రాణించాలని కోరారు. అలానే క్రీడల వల్ల శారీరక శ్రమతో పాటు ఆరోగ్యానికి కూడా మంచిదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ కోటాలో బాడీబిల్డర్స్ కు రెండుశాతం కేటాయించిందని తెలిపారు.

కొత్త కాలువల నిర్మాణం

ప్రజాశక్తి-కొడవలూరు: బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని 4,5 వార్డుల్లో చైర్ పర్సన్ సుప్రజా మురళి పర్యటిం చారు.తొలుత ఖాదర్ నగర్‌లోని జయమ్మ కట్ట వద్ద ఉన్న డ్రెయినేజీ సమస్యను ఆమె పరిష్కరిస్తా మన్నారు. నాలుగో వార్డులోని మహాలక్ష్మి నగర్లో సైడ్ కాలువ పనులను ఆమె ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 13 లక్షల రూపాయల వ్యయంతో లక్ష్మీ నగర్‌లో సైడ్ డ్రెయినేజీ పనులను చేపడుతున్నామన్నారు. జయము కట్ట వద్ద ప్రజల తమ వద్దకు తీసుకు వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు కషి చేస్తున్నామని తెలిపారు.


విద్యార్థులతో ఉపాధ్యాయులు

విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కలిగిరి: రాష్ట్ర స్థాయిలో జరిగిన జంప్ రోప్ పోటీలలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు తమ విశేష ప్రతిభను కనబరిచి పథకాలను దక్కించుకున్నారు.ఈ నేపథ్యంలో నంద్యాలలో ఈ నెల 10, 11 తేదీలలో జరిగిన అండర్ 14,అండర్ 12 స్థాయిలలో నిర్వహించిన జంప్ రోప్ పోటీలలో కలిగిరి విద్యార్థులు స్వర్ణ పథకాలు సాధించారు.అండర్ 14 విభాగంలో శ్రావణి గోల్డ్ మెడల్,సి హెచ్ సంగీత గోల్డ్ మెడల్ సాధించి పాఠశాల కీర్తి ప్రతిష్టలను నలుదిశలా విస్తరింపజేశారు. అండర్ 12 విభాగంలో అవినాష్ సెకండ్ ప్లేస్,మాధురి థర్డ్ ప్లేస్, భార్గవ్ సెకండ్ ప్లేస్,కల్పన థర్డ్ ప్లేస్ లలో నిలిచి క్రీడారంగంలో మణి మాణిక్యాలుగా నిలవడం జరిగిందని ఫిజికల్ డైరెక్టర్ మురళి తెలియజేశారు.ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులకు పాఠశాల ప్రధా నోపాధ్యాయులు భీమేశ్వరరావు,ఉపాధ్యాయులతో సహ తోటి విద్యార్థులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-ఉదయగిరి: మాండూస్ తుపాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి జెడ్‌పి మాజీ చైర్మన్ చెంచల బాబు యాదవ్ పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూమాండూస్ తుపాను కారణంగా నష్టపోయిన జిల్లా రైతాంగాన్ని వెంటనే ఆదుకోమని డిమాండ్ చేశారు.

మినుముపైరు పరిశీలన

ప్రజాశక్తి-ఎంఎస్‌పేట: మండలంలోని వేల్పులగుంట గ్రామంలో ఇటీవల కురిసిన తుపానుకు దెబ్బతిన్న మినుము పైరును ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు వి.దేవసేనమ్మ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "స్టాండర్డ్ ఆపరేషనల్ పెట్రాన్" అనుసరించి పంట నష్ట నమోదు చేయాలని అదే విధంగా సాగుచేసిన మినుము, నువ్వులు, పొగాకు, వరి, మిరప, వైర్లకు ఈ-క్రాప్ నమోదు చేయాల న్నారు. రైతులకు వ్యవసా యానికి సంబంధించి పలు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి టి రజిని, ఏఈఓ చిరంజీవి, ఇతర వ్యవసాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు అన్నదానం

ప్రజాశక్తి-కావలి.: కావలి మున్సిపల్ పరిధిలోని బుడంగుంట ఇందిరమ్మ గిరిజనకాలనీలో"బి.ఆర్. చారిటబుల్ ట్రస్ట్" వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ రఫీ అహమ్మద్ ఆధ్వర్యంలో గురువారం అన్న దాన కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా రఫీ అహమ్మద్ మాట్లాడుతూ బి.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత ఆరేళ్ల నుంచి అనేకసేవా కార్యక్రమాలు చేస్తున్నా మన్నారు. అందులో భాగంగానే బుడంగుంట గిరిజన కాలనీలో అన్నదానం చేశామన్నారు. కార్యక్రమంలో రహీం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు మొహమ్మద్‌అబ్దుల్ అలీం, ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్ ఖాదర్ బీ, సామాజిక కార్యకర్త ఎం.మాల కొండారెడ్డి పాల్గొన్నారు.

రికార్డుల పరిశీలన

ప్రజాశక్తి-సీతారామపురం: పంటలు పండించే రైతులందరూ ఈ పంట నమోదును తప్పక చేయించు కోవాలని మండల వ్యవసాయాధికారి పి.చెన్నారెడ్డి తెలిపారు. గురువారం అయ్యవారిపల్లి సింగారెడ్డి పల్లి రైతు భరోసా కేంద్రాలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు.అనంతరం సీతారామ పురం రైతు భరోసా కేంద్రం పరిధిలోని సంగ సానిపల్లి గ్రామంలో వరి పొలంలోఈ పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలి ంచారు. కార్యక్రమంలో వీఏఏలు ఎం. వెంకటేశ్వర్లు, ఎస్. నరేంద్ర, లక్ష్మీనారాయణ, స్వప్న పాల్గొన్నారు.

IN THE COURT OF THE IVth Addl. DISTRICT JUDGE : NELLORE
G.O.P.No. 643 / 2022
(In the case of minors 1. **Battepati Lakshmi,** D/o Late **Battepati Bala Subramanyam,** Hindu, aged about 13 years and 2. **Battepati Nithyasri,** D/o Late **Battepati Bala Subramanyam,** Hindu, aged about 5 years for permission to sell their share of property)
Battepati Mamatha - Petitioner
Vs
NIL - Respondent

జనరల్ నోటీసు

పై పిటీషనరు భర్త మరియు మైనరులు పిల్లలు అయిన 1. **Battepati Lakshmi, 2. Battepati Nithyasri,** గార్లకు తండ్రి అయిన బట్టేపాటి బాల సుబ్రమణ్యం గారు మరణించినందున ఆయన పేరుతో ఉన్న ఆస్థిలో మైనరులు పిల్లలకు 1/2 వ భాగమును అమ్ముటకు పై కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా ఆక్షేపణలు నిమిత్తం **తే30-12-2022దిన** వాయిదా వేసియున్నారు. కావున ఎవ్వరికైన ఏలాంటి ఆక్షేపణలు ఉన్నయెడల ఆరోజు ఉదయం 10.30 గంటలకు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసింది. లేనియెడల కేసు పరోక్షమున తీర్మానించబడును.

SCHEDULE

SPSR Nellore Revenue District, Stone Housepet Sub-Registration, Nellore Rural Mandal, Chinthareddy palem Village hamlet South Rajupalem, Patta No.92, approved lay - out plan L.P. No.64 / 2006 Survey No.390/P, No.26, total extent 43.33 ankanams 17.5 ankanams or 11.057 squire metres vacant site in it Boundaries :- East : Plot No. 13, South: Plot No. 25, West : Lay- out Road, North: Vacant site of Anam Jayakumar Reddy

పి.సి. కృష్ణయ్య, బి.ఎ., బి.ఎల్.,
న్యాయవాది, నెల్లూరు.